నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
మంగళవారం ఫిబ్రవరి 27, 2024 www.navatelangana.com

కారు దిగి హస్తంలోకి..



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలో కారు పార్టీకి కష్టాలు తప్పడం లేదు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు నేతలు సిద్ధమవుతున్నారు. తాజాగా అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ మర్రి సదాశివారెడ్డి, ఎఎంసి మాజీ డైరెక్టర్ సిద్దిరాములు కారు దిగి హస్తం గూటికి చేరారు. ఈ మేరకు సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సమక్షంలో హస్తం గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ మెంబర్ ఈర్షద్, సొసైటీ డైరెక్టర్ బత్తుల రాములు, సాగర్ రెడ్డి, రాంరెడ్డి, భాస్కర్, అశోక్ తదితరులు ఉన్నారు.

చెరువులో పడి పశువుల కాపరి మృతి



మృతిచెందిన బీరప్ప

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని మల్లూరు గ్రామంలో గొల్ల బీరప్ప (57) ప్రమాదవశాత్తు వ్యక్తి చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం రోజు కార్యక్రమంలో భాగంగా పశువులకు మేత మేపియడానికి రోజువారి లాగే పొలానికి తీసుకెళ్లి తిరుగు ప్రయాణంలో పశువులను చెరువులో దింపి కడుగుతున్నప్పుడు ప్రమాదవశాత్తు జారి చెరువుల పడి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు బోరున విలపించారు. స్థానికుల సమాచారంతో ఏఎస్ఐ రాజేశ్వర్ ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీలు, ఆయాలు

అంగన్‌వాడీలకు వేతనాలు చెల్లించాలి

- హెల్పర్‌లను పాత పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలి
- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్‌వాడీలకు బకాయిలు వేతనాలు చెల్లించాలని, వారి నియామకం పాత పద్ధతిలోనే చేపట్టాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో నిజామాబాద్ కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు కైరి దేవగంగు మాట్లాడారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈ మధ్యకాలంలో 9 అంగన్వాడీ ఉద్యోగుల పోస్టులు ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన వెంటనే భర్తీ చేస్తామని ప్రకటించేందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అదే సమయంలో అంగన్‌వాడీ ప్రమోషన్ సౌకర్యాన్ని కల్పించటానికి విద్యార్హతను 10 తరగతి ఉన్నదాన్ని ఇంటర్‌కు మార్చారని దీనివల్ల అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న హెల్పర్లు సౌకర్యానికి దూరమయ్యే పరిస్థితి ఉందని ఏ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకొని పాత పద్ధతుల్లో నియామకాలు జరపాలని ప్రమోషన్ వయస్సును 50 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం 2022లో విద్యార్హతను ఇంటర్‌గా మార్చిందని దీనివల్ల ఉన్న అంగన్వాడీ ఆయాలకు ప్రమోషన్ నష్టపోయి కొత్తవారికి అవకాశాలు కల్పించటం మూలంగా అనుభవం ఉన్న పాత వారికి నష్టం జరుగుతుందని వారు విమర్శించారు. అనేక సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సేవలందించే హెల్పర్‌లను విస్మరించడం తగదని అన్నార. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక తదితర అనేక రాష్ట్రాల్లో ప్రమోషన్ ఇస్తున్నారని తెలిపారు. అదేవిధంగా గత మూడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను, సమ్మె కాలంలో 24 రోజుల వేతనాన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి స్వర్ణ, జిల్లా కోశాధికారి చంద్రకళ జిల్లా ఉపాధ్యక్షులు మంగాదేవి, శివరాజమ్మ, నాయకులు వాణి, గోదావరి, యమునా, సునంద, లక్ష్మి, రాజ్యలక్ష్మి వివిధ ప్రాజెక్టుల నాయకులు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డబ్ల్యూటీవో నుంచి భారత్ బయటికి రావాలి

- దాని ఒత్తిడితోనే పంటలకు మద్దతు ధరల చట్టం చేయడట్లేదు..
- దేశంలో ఆహార భద్రతతో పాటు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదం
- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

డబ్ల్యూటీవో (వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్) నుంచి భారత్ బయటకి రావాలని ఎస్‌కేఎం(సంయుక్త కిసాన్ మోర్చా) నాయకులు డిమాండ్ చేశారు. దాని సూచనలతోనే కేంద్రంలోని మోడీ సర్కార్ పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావడం లేదని విమర్శించారు. డబ్ల్యూటీవో ప్రతిపాదనలు దేశంలో ఆహార భద్రతకు, దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు.. నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో సోమవారం నిరసనలు చేపట్టారు. నిజామాబాద్‌లో గాంధీ చౌక్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. కామారెడ్డి పట్టణంలో నాయకులు బైక్, ర్యాలీ చేపట్టారు.

అనంతరం ఎస్‌కెఎం నాయకులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వేల్పూర్ భూమయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దవెంకట రాములు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు, ఏఐకేఎంఎస్ భాస్కర్ మాట్లాడారు. అబుదాబిలో డబ్ల్యూటీవో సదస్సు ప్రారంభం కానున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా డే గా పాటిస్తున్నామని అన్నారు. రైతులకు మినిమం సపోర్ట్ ప్రైస్ (ఎం ఎస్ పి) మంజూరు చేయకుండా భారత ప్రభుత్వాన్ని బలవంతం చేయడంతో పాటు



నిజామాబాద్‌లో బైక్ ర్యాలీ చేపట్టిన నాయకులు

సబ్సిడీల ప్రయోజనాలకు నేరుగా బదిలీ చేయాలని వాదించడం ద్వారా పిడిఎస్‌ను ఉపసంహరించు కోవాలని డబ్ల్యూటీవో ఒత్తిడి చేస్తుందని ఆరోపించారు. ఈ రెండు ప్రతిపాదనల వల్ల రైతులు, పేద ప్రజలు, ఆహార భద్రతతో పాటు దేశ సార్వభౌమత్వానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఢిల్లీ సరిహద్దు వద్ద ఆందోళన చేస్తున్న రైతుల ట్రాక్టర్లను పోలీసులు దగ్ధం చేసి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిరసనలో మతి చెందిన వారికి రూ. కోటి నష్టపరి హారంతో పాటు ధ్వంసమైన 100 డాక్టర్ల మరమ్మతుల ఖర్చులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వందిగి రాకుంటే మార్చి 14న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ సంఘం జిల్లా అధ్యక్షులు యేశాల గంగాధర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వడ్డెన్న సత్యనారాయణ, ఏఐకేఎంఎస్ నాయకులు సాయి రెడ్డి, మురళి సుధాకర్, నాయకులు ఐఎఫ్‌టీయూ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : కామారెడ్డి జిల్లా కేంద్రంలో సోమవారం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడారు. కేంద్రం నేడు కార్పొరేట్‌లకు కొమ్ముకాస్తు పేదప్రజల్ని నిలువు దోపిడీకి గురిచేస్తుందని మండిపడ్డారు. ఇంకోవైపు మత్తతత్వ రాజకీయాలతో ప్రజల మత విద్వేషాల్ని రెచ్చగొడుతుందని అన్నారు. కార్యక్ర మంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రకాష్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు జి పరమేష్, ఐఎఫ్టియు అధ్యక్షులు బాలరాజ్, ఏఐపికే ఎంఎస్ జిల్లా నాయకులు బి కిషోర్, లక్ష్మి నారాయణ, అంబన్న అనిస్, ఎస్ కిషోర్, పిడిఎస్యు నాయకులు సరిచంద్, ప్రజా సంఘాల నాయకులు గోపాల్, వెంకటి, సత్యం తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో బైక్ ర్యాలీ చేపట్టి నినాదాలు చేస్తున్న నాయకులు

జీపీ కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట్‌గౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకట గౌడ్ డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి సోమవారం గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మెమొరాండం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ కార్మికులకు సిబ్బందికి గత 8 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, దీనితో కార్మికులు బతకడం కష్టం అవుతుందన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇన్సూరెన్స్ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలనర్సు, ,రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ విద్యానికేతన్‌లో వార్షికోత్సవ సంబరాలు



ఎమ్మెల్యేకు సన్మానించి మెమోంటో అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శ్రీ రామకష్ణ విద్యానికేతన్ హై స్కూల్ 32వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త ముఖ్య అతిథిగా హాజరై వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నృత్యాలు, నాటికలు అబ్బురపరిచాయి. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శనలో విద్యార్థులు

నిరుపేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే లక్ష్యం

- పథకాలు సామాన్యులకు చేర్చడంలో అధికారుల పాత్ర కీలకం
- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

నవతెలంగాణ-కామారెడ్డి

నిరుపేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఎస్సి, ఎస్టీ, బిసి. మైనార్టీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో టిఎన్జీవోస్, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి పట్ల ప్రభుత్వం ఫ్రెండ్లీగా ఉంటుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ జేఏసీ ప్రతినిధులు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని, ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేసిన 317 జి.ఓ. పున: సమీక్షించుటకు కమిటీ వేశామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు వంద శాతం అమలయ్యే విధంగా ప్రభుత్వ ఉద్యోగులు చూడాలన్నారు. ప్రజలు కట్టే పన్నుల ద్వారా జీతం తీసుకుంటున్నామని ఉద్యోగులు ఆత్మ పరిశీలన చేసుకొని, సక్రమంగా పనిచేయాలని సూచించారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో రెండు పథకాలు అమలు పరిచామని, నేడు (మంగళవారం) ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందించే మరో రెండు పథకాలను ప్రారంభించను న్నామన్నారు. ఇప్పటికే 27 వేల ఉద్యోగాలు ఇచ్చామని, వంద రోజుల్లో 50 వేల ఉద్యోగాలు ఇవ్వనున్నామన్నారు. మాట ఇచ్చిన ప్రకారం ఏడాదిలోగా 2 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని షబ్బీర్ అలీ తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. టీఎన్జీవోస్, టీజీవో భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు.



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఉద్యోగులు సమిష్టిగా పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తున్నారని కొనియాడారు. జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమం విజయ వంతం కావడానికి ఉద్యోగులు కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని ఉద్యోగ సంఘాల జేఏసీ, టీజీవో ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర టి జి ఓ ఎస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, టిజివో జిల్లా అధ్యక్షుడు దేవేందర్, కార్యదర్శి సాయి రెడ్డి, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అలుక కిషన్, ఉమ్మడి జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్ రెడ్డి, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

కల్తీకల్లు విక్రయాలు అరికట్టండి

- విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్



వినతిపత్రం అందజేస్తున్న చంద్రశేఖర్

నవతెలంగాణ-కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాలు నిషేధించిందని, వాటిని విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందనీ కానీ స్థానిక అధికారులు అమలు చేయడం లేదని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. కల్తీకల్లు విక్రయాలు అరికట్టి అందుకు గల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు వ్యాపారులతో కొమ్ముకై వారు అమ్మే కల్తీకల్లుకు సహకరిస్తున్నారు విమర్శించారు. నీటిలో క్లోరోఫామ్, డైజోఫాం, వైట్ కలర్ తదితర నిషేధిత మత్తు పదార్థాలను కల్లులో కలుపుతూ ప్రజలను రోగాల బారిన పడవేస్తున్నారన్నారు. ఈ కల్లును సేవించడం వల్ల కల్లు సేవించిన వ్యక్తులు పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ మతిస్థిమితం కోల్పోతున్నారని ఆ సమయంలో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదన్నారు. కల్తీకలు సేవించి రోడ్లపై పడిపోతున్నారని, కల్తీ కల్లును అరికట్టాలని ఎక్సైజ్ శాఖ అధికారులకు రాతపూర్వకంగా దరఖాస్తు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎవరిపైన చర్యలు తీసుకోలేదని జిల్లా వ్యాప్తంగా కల్తీకల్లు ఏరులై పారుతోందన్నారు. ఎక్కడో మారుమూలలో లంబాడీలు సారాయి కాస్తే వారిని అరెస్టు చేస్తూ కేసులు పెడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టణ, గ్రామం మండలాల్లో కల్తీకలను అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కల్తీ కల్లును తయారు చేస్తున్న కల్లు వ్యాపారులపై వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బోధన్ అతిపెద్ద రైల్వే జంక్షన్‌గా మారుతుంది

- ఎంపీ ధర్మపురి అర్వింద్
- ఎమ్మెల్యేతో కలిసి బోధన్ రైల్వేఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-బోధన్

బోధన్ రైల్వే స్టేషన్ త్వరలో అతిపెద్ద రైల్వే జంక్షన్‌గా మారబోతుందని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. సోమవారం బోధన్ పట్టణంలోని గాంధీపార్క్ స్టేషన్ వద్ద రైల్వే పై ఓవర్ బ్రిడ్జికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బోధన్ వరకు వస్తున్న రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైలు నిలిచేలా ఇక్కడ నుంచి తిరుపతి వరకు టికెట్ల జారీ కోసం రైల్వే శాఖ మంత్రికి విన్నవించినట్టు తెలిపారు. త్వరలో బోధన్ నుంచి తిరుపతికి రైల్వే ప్రయాణ సౌకర్యం అందుబాటులో రానుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని బోధన్ రైల్వే బ్రిడ్జి 6వ బ్రిడ్జి అని అన్నారు. అలాగే నవీపేట్, ఎడపల్లి వద్ద పై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం పరిశీలనలో ఉందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా ఈ పనులు జరగలేదని ప్రస్తుత ప్రభుత్వం పనుల వేగవంతం చేయడానికి చర్యలు తీసుకోవడంతో పై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు నాణ్యతతో త్వరలో పూర్తి చేస్తామన్నారు. రాజకీయాలు వేరు, ఎన్నికలు వేరని అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో కలిసి పనిచేస్తా మన్నారు.

అభివృద్ధి చిరస్థాయిగా ఉండాలనేది నా కోరిక : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


బోధన్ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పనులు చిరస్థాయిగా ఉండాలనేదే తన కోరిక అని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. రాజకీయా లకు, ఎన్నికలకు అతీతంగా బోధన్‌లో అభివృద్ధి పనులు చేయడానికి తాను పాటుపడతానని అన్నారు. తనకు ఇప్పుడు 73 సంవత్సరాలని ప్రజలు గుర్తించుకునేలా పనులు చేయడమే తన ధ్యేయమన్నారు. అనంతరం పర్చువల్ విధానంలో ప్రధాని మోడి శంకుస్థాపన కార్యక్రమాలను వీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తూము పద్మ కౌన్సిలర్లు, రైల్వేశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

ఈజీ మనీకి అలవాటుతో మోసాలు

- ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలి : కలెక్టర్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి

'నేడు మనిషి ఈజీ మనికి అలవాటు పడ్డారని, తద్వారా మోసాలకు గురవుచున్నారు. చదువుకున్న వారు సైతం ఆర్థిక, సైబర్ నేరాలకు గురవుతున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంపొందించుకోవాలని' జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ముద్రించిన గోడ పత్రికలను జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ భార్గవ్ సుధీర్, డీఈఓ రాజు లతో కలిసి ఆవిష్కరించారు. కష్టపడి సంపాదిస్తే డబ్బు విలువ తెలియడంతో పాటు సరైన మార్గంలో పొదుపుగా ఖర్చు పెడతారని అన్నారు. విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు, డబ్బు పొదుపు, చక్రవడ్డీ, మ్యూచవల్ ఫండ్స్‌పై అవగాహనా కలిగించాలన్నారు. ఆర్థిక నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు ఎవరికీ తెలుపవద్దని కలెక్టర్ సూచించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్/రామారెడ్డి

మండలంలోని పండపల్లి , నాగల్ గావ్ గ్రామాలలో ఎమ్మెలే తోట లక్ష్మీకాంతారావ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్ వార్ వినోద్, రమేష్ దేశాయి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పడంపల్లి గ్రామానికి రూపాయలు 5 లక్షలు, నాగల్ గావ్ గ్రామానికి రూపాయలు 5లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. రాబోయే రోజులలో మండలంలోని అన్ని జీపీ గ్రామాలలో ఆభివృద్ధి నిధులు విడతల వారిగా వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపిపి లక్ష్మన్ పటేల్, పొడే రమేష్, పొడే గంగాధర్, ప్రభు, లక్షెట్టి మల్లన్న, జీపీ వర్కర్ వాగ్మారే మారుతీ, నాగల్‌గావ్ బాబు పటేల్, పీఆర్ఏఈ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్ : పడంపల్లిలో పనులు ప్రారంభిస్తున్న నాయకులు

రామారెడ్డి : మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్డు పనులను సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల మదన్మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూర్పు రాజు, బి పేట నర్సింలు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు, పరీక్ష అట్టలు పంపిణీ

నవతెలంగాణ-పోతంగల్

మండల కేంద్రంలోని హైస్కూల్‌లో పిల్లలకు పుస్తకాలు, పరీక్ష అట్టలను డా.సుభాష్‌గుప్తా, నరసయ్య, అర్జున్, బండారి హనుమాన్లు, మెడికల్ కిరణ్, మున్ను సేట్ హైదరాబాద్ రఘునందన్ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న పలువురు

విద్యుత్ అంతరాయమైతే కంట్రోల్‌కు తెలపండి

● ఎస్ఈ ఆర్.రవీందర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

విద్యుత్ వినియోగం పెరిగినా.. విద్యుత్ సరఫరాలో ఎలాంటి విద్యుత్ కోతలు విధించడం లేదని, లైన్ బ్రేక్‌డౌన్, విద్యుత్ పరికరముల మరమ్మత్తులు జరుగుతున్న సందర్భాలలో మాత్రమే విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి, విద్యుత్ సంస్థ సహకరించాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ సెక్షన్ ఎస్ఈ ఆర్.రవీందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఫిర్యాదులకు 24 గంటలు కార్యాలయ కంట్రోల్ రూమ్ 9440811600 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ప్రతిభ కనపరిచిన స్కాలర్స్ స్కూల్ విద్యార్థి

నవతెలంగాణ-ఆర్మూర్

కూకట్‌పల్లిలో విశ్వం ఎడ్యుటెక్ స్కూల్స్ ల్యాబ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల స్కాలర్స్ ఒలింపియాడ్ గ్రామర్ స్కూల్ నాలుగవ తరగతి విద్యార్థి తాళ్ళ తేజ రాష్ట్రస్థాయిలో విసువలిజేషన్ జూనియర్ వన్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి జాతీయస్థాయికి ఎంపిక అయినట్టు పాఠశాల కార్యదర్శి స్కాలర్స్ వేణు, ప్రిన్సిపాల్ సహస్ర సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అబాకస్ ఉపాధ్యాయురాలు అనిత, విద్యార్థి తల్లితండ్రుల కృషితో ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్మా తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు యాదగిరి శేఖర్‌రావు, విశ్వం సీఈఓ ప్రసాద్, డైరెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అభినందన

మార్కండేయ మందిరంలో శ్రీభక్త మార్కండేయ ప్రాణప్రతిష్ట



ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని కోటగల్లి మార్కండేయ మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ప్రాణప్రతిష్ట మహోత్సవాలు రెండవ రోజైన సోమవారం సైతం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం శతాధిక ప్రతిష్టాపనాచార్యులు చౌట్‌పల్లి గంగాప్రసాద్ దీక్షితులు పౌరోహిత్యంలో కర్మణ పుణ్యహవచనం, స్థాపిత దేవతా హోమములు, యంత్రన్యాసములు, ధాన్యధివాసము కార్యక్రమాలు నిర్వహించారు. జలాదివాసములో ఉంచిన దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు హోమగుండాల చుట్టూ తిరిగి పూజలు చేశారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల కోసం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు దీకొండ యాదగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జేటి వెంకటనర్సయ్య, పద్మశాలి సంఘం నగర బాధ్యులు గంట్యాల వెంకట్ నర్సయ్య, దాసరి గుండయ్య, కైరంకొండ విఠల్, బింగి మోహన్, మందిర కమిటీ చైర్మెన్ దేవదాస్, రాపెల్లి గురుచరణ్, గుడ్ల భూమేశ్వర్, బల్ల లక్ష్మిబాయి, సిలివేరి శంకర్, చింతల గంగాదాస్, బూస శ్రీనివాస్, జె.సత్యపాల్, తుమ్మ నాగభూషణం, అంకం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

చౌట్‌పల్లిలో ప్రత్యేక ఇంటి పన్ను వసూలు

● ఒక్కరోజే రూ.లక్షా 50,149 వసూలు



ఇంటిపన్ను వసూలు చేస్తున్న అధికారులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రత్యేక ఇంటి పన్ను వసూలు బృందం సభ్యులు గ్రామంలో పర్యటించి పేరుకుపోయిన పాత పన్నులు, ఇంటి బకాయిలు వసూలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసిల్దార్ ఎం.ఆంజనేయులు ప్రత్యేక ఇంటి పన్ను వసూలు బృందం సభ్యులతో కలిసి ప్రత్యేకడ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకే రోజు గ్రామంలో రూ.లక్షా 50,149 వసూలు చేసినట్లు తెలిపారు. ప్రజలందరూ తమ తమ ఇండ్లకు సంబంధించిన పాత బకాయిలను, ఇంటి పన్నులను చెల్లించడం ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. ప్రజలు ఇంటి పన్నులను సకాలంలో చెల్లిస్తేనే గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఆస్కారం ఉంటుందని, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఇంటి పన్నులు చెల్లించడం ద్వారా ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సదాశివ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి గంగాజమున, మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 27న బైంసా పట్టణంలో నిర్వహించే తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ స్వర్ణోత్సవ ముగింపు సభను విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి డి.పోశెట్టి అన్నారు. సోమవారం మండలంలోని సంగెం గ్రామంలో బీడీ కార్మికుల సమావేశంలో స్వర్ణోత్సవ ముగింపు సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీడీ వర్కర్స్ యూనియన్ గత 50 సంవత్సరాలుగా బీడీ కార్మికులపై వారి సమస్యలపై హక్కుల కొరకు రాజీలేని పోరాటం చేసిందని పేర్కొన్నారు. బోనస్, గ్రాట్యువిటీ, కరువు భత్యం, కనీస వేతనాలు, పండగ సెలవులు, ఇతర సమస్యలపై పోరాడిందని తెలిపారు. స్వర్ణోత్సవ ముగింపు సభకు బీడీ కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు జ్యోతి, రేఖ, సుభద్ర, మీరాబాయి, హైమదీ పాల్గొన్నారు.

పట్టు కోసం కాంగ్రెస్ నజర్

● ఆర్మూర్‌లో కారు బోల్తా

నవతెలంగాణ-ఆర్మూర్

గడిచిన శాసనసభ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచిన జిల్లాలో మాత్రం తక్కువ సీట్లు రావడంతో ప్రయత్నాలను మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రాబోయే ఎన్నికలలో ప్రణాళికలను సిద్ధం చేస్తూ దూకుడు పెంచారు. తాజాగా ఆర్మూర్ మున్సిపల్‌లో బీఆర్ఎస్ కోట ఖాళీ అయింది. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల పరిధిలోని రెండింటిలోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎన్నిక కావడంతో మిగతా నాలుగు నియోజకవర్గాల్లో పట్టు సాధించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. ఎక్కడి క్యాడర్ ఓడిన అభ్యర్థుల ద్వారానే కార్యక్రమాలను చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడంతో పాటు రాబోయే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికలలో కీలకంగా మారేందుకు సిద్ధమవుతున్నారు.

విస్తృత పర్యటనలతో..

రాబోయే ఎంపీ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గెలిచిన ఎమ్మెల్యేలతో పాటు ఓడిన అభ్యర్థులు నియోజకవర్గాల్లో ఉండి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అన్ని మండలాల్లో పార్టీ క్యాడర్‌ను కలుస్తూ అండగా ఉంటామని ప్రకటిస్తున్నారు. నేతలు అంతా కలిసికట్టుగా కార్యక్రమాలను చేపడుతూనే వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వం ఉండడం వల్ల తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర నేతల సూచనల మేరకు పూర్తిస్థాయిలో ప్రజల మధ్యలో ఉండి కార్యక్రమాలు నిర్వహించేందుకు మున్సిపల్ ఎన్నికలలో పూర్తిస్థాయిలో సీట్లను సాధించేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలను మొదలు పెట్టారు. పదేళ్లు పదవి లేకపోవడం వల్ల ఆయా గ్రామాల, మండలాల నేతలు పూర్తిస్థాయిలో ఈ ఎన్నికలపై దృష్టి పెట్టారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు సిద్ధమవుతున్నారు.

సీట్లు రెండు అయినా..

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ గాలి ఉన్న జిల్లాలో మాత్రం రెండు సీట్లను ఆ పార్టీ గెలుచుకుంది. బోధన్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం గెలువగా నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్‌లో బిజెపి గెలవగా బాన్సువాడ, బాల్కొండలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచారు. అయితే ఇతర జిల్లాలలో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువమంది గెలిచినా జిల్లా ప్రజలు మాత్రం మూడు పార్టీలకు సమాన అవకాశాలను కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు వచ్చిన జిల్లాలో తక్కువ రావడంతో ఆ పార్టీ నేతలు నజర్ పెట్టారు. మరింత కలిసికట్టుగా పనిచేసే విధంగా చూసేందుకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండడం వల్ల మరింత జోష్‌గా పనిచేసేందుకు నేతలు సిద్ధమవుతున్నారు.

రాబోయే ఎంపీ ఎన్నికలపైనే..

రాష్ట్రంలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు ఈ దఫా పార్లమెంటు సీట్లు గెలుచుకోవడం తప్పనిసరి అయింది. రాష్ట్రంలోని రాజకీయాలను తట్టుకోవడంతో పాటు పార్టీని కాపాడుకునేందుకు కేంద్రంలో ఎంపీలు ఎక్కువగా ఉంటే ఉపయోగం ఉండనుండడంతో వారు కూడా ఎంపీ సీట్లపై నజర్ పెట్టారు. గతంలో కోల్పోయిన నిజామాబాద్ సీటును తిరిగి సాధించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. జిల్లా పార్లమెంట్ సీటు కోసం కాంగ్రెస్‌లో మాత్రం గట్టి పోటీ నెలకొంది. పార్లమెంట్ పరిధిలోని రెడ్డి బీసీ నేతలు ఎక్కువగా ప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నర్సారెడ్డి, ఆకుల లలిత, బాల్కొండ నుంచి పోటీ చేసిన ముత్యాల సునీల్‌రెడ్డి, సినీ నిర్మాత దిల్ రాజుతో పాటు మరికొంతమంది నేతలు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. రాబోయే రోజులలో కాంగ్రెస్ నేతలు మరింత కీలకంగా పనిచేసే అవకాశం ఉందని పార్టీకి చెందిన సీనియర్లు చెబుతున్నారు. తాజాగా ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్లు 17 మంది హస్తం గూటికి చేరడం నేతలలో మరింత ఉత్సాహాన్ని పెంచింది.

హస్తం గూటికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు

నవతెలంగాణ-ఆర్మూర్

బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి గట్టి షాక్ తగిలింది. మున్సిపల్‌లోని 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సోమవారం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నుతో పాటు ఖాందేశ్ సంగీత శ్రీనివాస్, వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, మేడిదాల సంగీత రవి గౌడ్, ఇట్టేడి నర్సారెడ్డి, బండారి ప్రసాద్, కొనపత్రి కవిత కాశీరాం, లిక్కి శంకర్, ఇంతియాజ్, ఆకుల రాము, వనం శేఖర్, సుంకరి ఈశ్వరి రంగన్న, ఆయేషా శిరిన్ (ఫయాజ్), పుల్లి బేగం (రహమాన్), నజీమ్ సుల్తాన్ అతిక్, కొంతం మంజుల మురళి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గడుగు గంగాధర్, నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, మామిడిపల్లి మాజీ చైర్మన్ జ్యోతి మారుతిరెడ్డి, బాబా ఖాన్, గిరి, కోలా వెంకటేష్, అజ్జుభాయ్, ఫయుమ్, మీర్స్ మాజీద్, సలీం, బాలకిషన్, మీసాల రవి, జీమ్మీ రవి, ఉపేందర్, రాజుభాయ్, శ్రీకాంత్, మురళి తదితరులు పాల్గొన్నారు.



వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్‌కు పార్టీ కండువా వేస్తున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

● సిపిఐ, ఏఐకేఎస్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ, ఏఐకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ ముందు సిపిఐ, ఏఐకేఎస్ ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు వై.రాజిరెడ్డి మాట్లాడుతూ.. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతాంగానికి వ్యతిరేకంగా తెచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ వెళ్తున్న హర్యానా, పంజాబ్, ఇతర రాష్ట్రాల రైతులపై ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో మోడీ ప్రభుత్వం పోలీసులతో రైతులపై లాటిఛార్జ్ చేయడం, కాల్పులు జరపడం, బాష్ప వాయువులు ఉపయోగించడం వల్ల ఇప్పటికే ఇద్దరు రైతులు చనిపోయారని అన్నారు. వందలాదిమంది క్షతగాత్రులు కాబడ్డారని ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న మోడీ రైతులకు గత పోరాటంలో ఇచ్చిన హామీ ప్రకారమైన వెంటనే మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో ఎస్‌కెఎస్ ఆధ్వర్యంలో రైతులు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రంజిత్, రఘురాం, హనుమాన్లు, అంజలి సురేష్, సాయి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రైతులపై కేంద్రం దమనకాండను నిలిపివేయాలి

● ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్

నవతెలంగాణ-నవీపేట్

ఢిల్లీలో రైతులు చేస్తున్న న్యాయం పోరాటంపై కేంద్ర ప్రభుత్వం పోలీసులతో చేస్తున్న దమనకాండను వెంటనే నిలిపివేయాలని ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు గతంలో చేసిన పోరాటాల ఫలితంగా ప్రధానిమోదీ షరతులకు ఒప్పుకొని క్షమాపణలు చెప్పారు కానీ పూర్తిస్థాయిలో డిమాండ్లను నెరవేర్చలేదని అన్నారు. రెండవ దఫా దీక్షలకు దిగిన రైతులపై టియర్ గ్యాస్, భారీకేడ్లు, మొలలు వేసి అడ్డంకులు సృష్టిస్తుందని అన్నారు. రైతులను ఢిల్లీకి వెళ్లకుండా ఆపే ప్రయత్నం చేయడం సరికాదని, కాబట్టి వెంటనే రైతుల డిమాండ్లను పరిష్కరించే దిశగా కేంద్రం చొరవ చూపాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గంగాధర్, సలహాదారు కిషన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఎస్ఎఫ్ఐ న్యాయ విద్యార్థుల రాష్ట్ర కన్వీనర్‌గా రాచకొండ విగ్నేష్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎస్ఎఫ్ఐ న్యాయ విద్యార్థుల రాష్ట్ర కన్వీనర్‌గా రాచకొండ విగ్నేష్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ కన్వెన్షన్ హాల్‌లో రాష్ట్ర న్యాయ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ న్యాయ విద్యార్థుల (లా) రాష్ట్ర కన్వీనర్‌గా తెలంగాణ యూనివర్సిటీకి చెందిన లా ఫైనల్ ఇయర్ విద్యార్థి రాచకొండ విగ్నేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయ విద్యార్థుల సమస్యలపై భవిష్యత్తులో పోరాటాలకు కర్తవ్యాలను రూపొందించామని, అదేవిధంగా 11 తీర్మానాలను ఆమోదించినట్లుగా తెలిపారు. అదేవిధంగా కేరళ, కర్ణాటక తరహాలో లా విద్యార్థులకు రూ.15000 స్టైఫండ్ రెండేళ్లపాటు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయ కళాశాలలో ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్ లేకపోవడం, మూట్ కోర్టులను ప్రతి కళాశాలలో ఏర్పాటు చేయాలని అన్నారు. నాపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించేలా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా న్యాయ కళాశాలలు సందర్శించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్రప్రభుత్వానికి భవిష్యత్తు కాలంలో అందజేస్తామని న్యాయ విద్యార్థుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేటట్టుగా కృషి చేయాలని అన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ న్యాయ విద్యార్థులు

పంటపొలాలు పరిశీలన

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని హుస్సేనగర్ గ్రామంలో వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం పరిశీలించారు. భూగర్భ జలాలు అడుగంటి బోరులో నీరులేక ఎండిపోయిన వరి పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి జె.వెంకటేష్‌తో కలిసి సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రదీప్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో మూతి మనోహర్, రాజేశ్వర్, సంతోష్‌రెడ్డి, రైతులు, ఏఈఓ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



మాట్లాడుతున్న రామ్మోహన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల ప్రకారం జులై 23 నుంచి 30శాతం ఫిట్మెంట్‌తో పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ కమిటీ సమావేశం సోమవారం ఏకగ్రీవంగా తీర్మానించింది. డివిజన్ అధ్యక్షులు శిర్ప హనుమాన్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కె.రామ్మోహన్‌రావు మాట్లాడుతూ.. కెసిఆర్ ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరించిందని, డీఏలు విడుదల చేయకుండా, ఇంటీరియం రిలీఫ్‌ను నామమాత్రంగా ప్రకటన చేయటం దుర్మార్గమని ఆయన అన్నారు. హెల్త్ స్కీమును నగదురహితంగా అన్ని ఆసుపత్రులలో అమలు చేయాలని జిల్లా కోశాధికారి ఈవీఎల్ నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి మదన్ మోహన్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శిర్ప హనుమాన్లు, కార్యదర్శిగా ప్రసాద్‌రావు, కోశాధికారిగా రాధాకిషన్, 9 మందితో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయరావు, జిల్లా నాయకులు సుదర్శన్‌రావు, జార్జ్, దీన సుజనా, బేబీ, లావు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

హసకొత్తూర్‌లో స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని హసకొత్తూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఇతర తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. పలువురు విద్యార్థులు టిఎల్ఎం సహాయంతో బోధనలు చేయడం ఆకట్టుకుంది. ముగింపు వేడుకలలో ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ.. వారి అనుభవాలను వ్యక్తీకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిఎల్ఎన్ చారి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో నైతిక విలువలతో వృత్తిని నిర్వహించడంలో అవలంబించాల్సిన విధానాలను ఈ కార్యక్రమం ద్వారా నేర్చుకోవచ్చని, భవిష్యత్తులో ఉన్నత స్థానంలో విద్యార్థులు ఉన్నప్పుడు వారికి బోధన చేసిన గురువులు హర్షం వ్యక్తం చేస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
మంగళవారం | ఫిబ్రవరి 27, 2024 | www.navatelangana.com

ఖండేరాయ ఉత్సవాలు ప్రారంభం


పూజలు చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో సోమవారం శ్రీ కండేరాయ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం బ్రాహ్మణ ఆహ్వానం, వస్త్రాల ఊరేగింపు, హెూమం,స్వస్తి పుణ్యా వచనం, ధ్వజారోహణం, మండప పూజ ముఖ్యదేవతల పూజ, మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ చేసినట్టు స్థానికులు తెలిపారు.

చెన్నమ్మకోరి వీరభద్ర స్వామి ఆలయంలో పూజలు


ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలం లోని కొడిచర గ్రామ శివార్లలో గల ప్రసిద్ధి చెందిన చెన్నమ్మ కోరి వద్ద వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహానికి అన్నంతో అలంకరణ చేశారు. పొట్టెవార్ రాచప్ప కుటుంబ సభ్యులు, భక్తులు పూజలు చేపట్టారు. హారతి అనంతరం భక్తులకు తీర్థ, అన్న ప్రసాదం అందజేశారు.

పది పరీక్షలు సాఫీగా జరిగేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సాఫీగా జరిగేలా చూడలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చీఫ్ సూపెరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులకు సూచించారు. మార్చ్ 18 నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం. 9. 30 గంటల నుండి మధ్యాన్నం 12.30 గంటల వరకు కొనసాగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సోమవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాటాడుతూ ఎటువంటి చిన్న సంఘటనకు తావివ్వకుండా ఎన్నికల విధుల మాదిరే అత్యంత జాగరూకతో పనిచేయాలని, లేకుంటే చిన్న సంఘటన కూడా వైరల్ అయి విద్యార్థులకు నష్టం జరిగే అవకాశముంటుందని హెచ్చరించారు. విధులు కేటాయించిన అధికారులు వెంటనే ఆయా పరీక్షా కంద్రాలను సందర్శించి ఫర్నీచర్, విద్యుత్, మంచినీరు, వెలుతురు వంటి మౌలిక సదుపాయాలును పరిశీలించి ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలిపితే తగు చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవడంతో పాటు పరీక్షా కేంద్రాలవద్ద ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు 11,962 మంది పరీక్షలు రాయనున్నారని, అందులో 5,834 మంది బాలురు కాగా 6,128 మంది బాలికలని, ఇందుకోసం 62 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సి.సి కెమెరాల నిఘాలో పరీక్షలు కొనసాగుతాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్, కాపీయింగ్‌కు తావివ్వకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానానికి ఒక గంట ముందుగా చేరుకోవాలని, ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించబడరని స్పష్టం చేశారు. హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్‌తో హాజరు కావాలని, ఎలక్ట్రానిక్ వాచీలు, మొబైల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతించబడవని స్పష్టం చేశారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే భవిష్యతు నాశనమవుతుందని , కష్టపడి చదివి ఎటువంటి ఒత్తిడులకు, ఆందోళనలకు గురికాకుండా పరీక్షలు రాయాలని విజయం వరిస్తుందని అన్నారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అధికారులు తమకు ఇచ్చిన బుక్ లెట్ లోని మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ విద్యార్థుల రూల్ నెంబరు ప్రకారం సరిగ్గా కూర్చునేలా చూడాలని, నిర్ధారిత సమయంలో ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలు అందించాలని, వాటిపై విద్యార్థులు హాల్ టికెట్ సరిగ్గా వేసేలా ఇన్విజిలేటర్ సంతకం చేసేలా, కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు



మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

భాద్యతగా విధులు నిర్వహించేలా చూడాలని సూచించారు. ఈ విషయంలో వారికి సరైన అవగాహన కలిగించాలని చీఫ్ సూపెరింటెండెంట్లకు సూచించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తాయన్నారు. జవాబుపత్రాలను సరిగ్గా తరలించేలా చూడాలని , పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలనీ, ఘట్టి పోలిసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల విద్యాశాఖాధికారి రాజు, పరీక్షల విభాగం సహాయ కమీషనర్ లింగం, చీఫ్ సూపెరింటెండెంట్లు, శాఖాపర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఖరగ్‌లో హరినామ సప్త


హరినామం సప్తాలో పాల్గొన్న పలువురు నాయకులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని ఖరగ్‌లో చండేగావ్ గంగాధర్ మహారాజ్ హరినామం సప్తా నిర్వహించారు. సోమవారం మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ వట్నాల్ వార్, రాజు కొండవార్, ఈరన్న, నాగనాథ్, మాధవ్ పాటిల్, గంగారాం పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ అర్హత కల్పించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

బీఎస్సీ ఫిషరీస్, బిఎస్సి ఫారెస్ట్రీ విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్ అర్హత కల్పించే విధంగా డీఎస్సీలో అవకాశం కల్పించి తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య కోరారు. కామారెడ్డి, సిద్దిపేట్ జిల్లాల విద్యార్థులతో సోమవారం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 2012 సంవత్సరంలో ఈ కోర్సు చేసిన విద్యార్థులకు స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్‌కు అర్హత ఇచ్చారని, కానీ తర్వాత ఏర్పడినటు వంటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ విద్యార్థుల జీవితాలను అయోమయం చేసే విధంగా అర్హత తీసేసినట్టు తెలిపారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం తమ గోడు వినిపించుకొని తమకు న్యాయం జరిగే విధంగా అర్హత కల్పించాలని తమ దష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు తెలిపారు.

జీపీకి స్టీల్ పాడే అందజేత


స్టీల్ పాడే అందజేత

నవతెలంగాణ-పిట్లం

పిట్లం గ్రామపంచాయతీకి.. స్థానిక విశ్రాంత ఉపాధ్యాయులు సుభాష్.. స్టీల్ పాడే (కాంప్రము)ను సోమవారం అందజేశారని సెక్రెటరీ యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా సహజ , ప్రమాదవశాత్తు మరణించిన చో వారి కుటుంబ సభ్యుల సౌకర్యార్థం విశ్రాంత ఉపాధ్యాయుడు సుభాష్ 16 వేల రూపాయల విలువగల స్టీల్ పాడే (కాంప్రము) అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, ఎనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిప్ప శివ, బిఆర్ఎస్ నాయకులు ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిజెపి నాయకులు అశోక్‌రాజ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి


మాట్లాడుతున్న కార్మికులు

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్టీపర్పస్ గ్రామ పంచాయతీ కార్మికుల విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు సంతోష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ హెూదాల్లో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల కు గత ఐదు నెలలుగా వేతనాలు రావడం లేదని, వేతనాలు రాకపోవడంతో కుటుంబం పోషణకు ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం దృష్టిసారించి కార్మికులకు వెంటనే వేతనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు నర్సింలు, శివ రాజ్, శంకర్, బాల్ రాజ్, గంగాధర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

నిష్టా ట్రేనింగ్ డబ్బులు స్వాహానా..?

- నిష్టా పథకంపై అవగాహన కరువు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించేందుకు నిష్టా పేరుతో ప్రభుత్వం శిక్షణా తరగతులు నిర్వహించింది. గత విద్యాసంవత్సరం 2019 డిసెంబర్‌లో 5 రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు కావలసిన నిధులను ప్రభుత్వం సమకూర్చినప్పటికీ నేటికీ ఆ డబ్బులు జిల్లా లోని శిక్షణ కో ఆర్డినేటర్‌ల నుంచి ఉపాధ్యాయులకు అందలేదని శిక్షణ పొందిన కొందరు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు.



కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఆగస్టు 2019లో నిష్ఠ పథకం ప్రారంభించారు. నిష్ఠ పథకం ఉద్దేశం ఏమిటి అంటే విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచన విభిన్న పరిస్థితులను నిర్వహించడంలో ఉపాధ్యాయుల నైపుణ్యాలను ప్రోత్సహించడం, విద్యను బలోపేతం చేయడం, అదే సమయంలో వారిని మొదటి స్థాయి సలహాదారులుగా వ్యవహరించేలా చేయడం. దీనితో పాటు, విద్యార్థుల అభ్యాస ఫలితాలు, యోగ్యత ఆధారిత అభ్యాసం పరీక్ష, పాఠశాల భద్రత భద్రతపై నైపుణ్యాలను కూడా అభివృద్ధిపై శిక్షణ ఇవ్వడం ఉపాధ్యాయులకు సంపూర్ణ అవగాహన కల్పించడం ఈ నిష్ఠ ఉద్దేశం. విద్యార్థులకు అభ్యాసంలో మెరుగుదల, సమ్మిళిత తరగతి గది వాతావరణాన్ని సృష్టించడం. ఉపాధ్యాయులు విద్యార్థుల సామాజిక, భావోద్వేగ మానసిక అవసరాలకు అనుగుణంగా ఉంటారు. విద్యార్థుల సమగ్ర వికాసానికి సామాజిక లక్షణాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారు.

ఆరోగ్యకరమైన సురక్షితమైన పాఠశాల వాతావరణాన్ని పెంపొందించడం అభివృద్ధి చేయడం బాధ్యత. ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు నిష్ఠ పథకంపై అవగాహన కల్పించడం.. శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు కనీస భత్యం ఇవ్వడం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించగా జిల్లా యంత్రాంగం శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు ఇప్పటివరకు డబ్బులు అందజేయడం కానీ కొందరు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తగిన కోరుతున్నారు.

కల్వర్టు విస్మరణ

- హైవేపై బ్రిడ్జి పనుల తీరుపై పద్మాజివాడి వాసుల ఆగ్రహం

నవతెలంగాణ-సదాశివనగర్

ప్రమాదాల నివారణకు పద్మాజివాడి చౌరస్తాలో హైవే 44పై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారు. అయితే అక్కడ ఉన్న కల్వర్టును మూసివేసేలా పనులు చేపడుతుండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీళ్ల ఎలా వెళ్తాయని ప్రశ్నిస్తున్నారు.

చౌరస్తాలో రెండు మురికి నీరు పోవడానికి రెండు కల్వర్ట్‌లు ఉండాలి. ఒక కల్వర్ట్ నివాసగృహల నుండి వచ్చే కల్వర్ట్ నిర్మించారు. మరోకటి మజీద్ దగ్గర గృహల నుండి వచ్చే మురికి కాల్వ నిర్మించాలి. కానీ మజీద్ నుండి పోయే మురికి కాల్వకు రెండు సర్వీస్ రోడ్లలో కల్వర్ట్‌లు ఏర్పాటు చేశారు. పై ఓవర్ రోడ్డులో కల్వర్ట్ నిర్మించకపోవడం మరిచి రోడ్డు నిర్మించడంతో స్థానికులు 44వ జాతీయ రహదారి అధికారులపై మండిపడుతున్నారు. కల్వర్ట్ నిర్మించకపోతే పనులను అడ్డు కుంటామని హెచ్చరిస్తు న్నారు. నాయకులమని చెప్పుకు తిరిగే వారు ఎక్కడ అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కల్వర్ట్ నిర్మించకపోతే పెద్ద ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు


రోడ్డు పక్కన ఉన్న కల్వర్టు.. బ్రిడ్జి కింద మూసివేత

44వ జాతీయ రహదారి అధికారులు ఎప్పుడు వచ్చి వెళు న్నారో తెలియని పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా 44వ జాతీయ రహదారి అధికారులు స్పందించి కల్వర్ట్‌ను నిర్మించాలని కోరుతున్నారు.

జీపీ మాజీ పాలకవర్గాలకు సన్మానం


సన్మానం పొందిన పలువురు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఒంటరిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జీనిగే రాజయ్యకు, పాలకవర్గం సభ్యులకు సోమవారం గ్రామ సచివాలయంలో శాలువాలు కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఒంటరి పల్లి గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని గ్రామ పంచాయితీలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశలో పనిచేశారని, పదవి కాలం పూర్తి కావడంతో సభ్యులకు గ్రామ సర్పంచ్ కు గ్రామపంచాయతీ కార్యదర్శి స్రవంతి, ఒంటరిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తిని రాములు ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి, భాగ్యలక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి సన్మానం



నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డికి నసురుల్లాబాద్ కమ్మ సంఘం తరపున కమ్మ సంఘం అధ్యక్షులు శివప్రసాద్ ఉపాధ్యక్షు లు చౌదరి సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. బాన్సువాడ నుంచి కోటగిరి మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణకు వెళుతూ మార్గమధ్యలో ఉన్న నసు రుల్లాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల విన్నపం మేరకు గ్రామంలో మం త్రి కాన్వాయి ఆపి నాయకులతో ముచ్చటించారు. ఈ సం దర్భంగా కమ్మ సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందు పటేల్, యూసుఫ్, భాస్కర్ రెడ్డి, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక


పార్టీలోకి ఆహ్వానిస్తన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ధనుంజయ్ మండల మైనార్టీ అధ్యక్షులు ఆఫీస్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ప్రభు గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఉస్మాన్, నాయకులు మురళి గౌడ్, రవీందర్ రెడ్డి, సాకేత్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని 25 నెంబర్ గదిలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 50 వినతులు స్వీకరించారు. ఇందులో ప్రధానంగా ధరణికి సంబంధించి 26, గ్రామ పంచాయతీ 9, సర్వే ల్యాండ్ రికార్డ్ నాలుగు, మునిసిపల్ 3, ఎస్పీ, హౌసింగ్, డీఆర్డీవో రెండు చొప్పున, విద్యుత్తు, డిఎం అండ్ హెచ్ఓ ఒకటి చొప్పున ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్తి తగాదాలకు సంబంధించి కోర్టును ఆశ్రయించాలని, కోర్టు తీర్పును అమలు చేస్తామని ఫిర్యాదీదారులకు సూచించారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి, పెండింగ్‌లో పెట్టకుండా వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని, తీసుకున్న చేర్యాలపై ఫిర్యాదీదారుకు తెలపాలని అధికారులకు సూచించారు. ప్రజా వాణి సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదీదారులకు ఈ.వి.ఎం. ద్వారా ఓటింగ్ వేయి విధానంపై డెమో ద్వారా అధికారులు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఏఒ మసూర్ అహ్మద్, సూపరిండెంట్ ప్రేమ్ కుమార్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.


ఫిర్యాదును స్వీకరిస్తున్న కలెక్టర్

మూడేండ్లయినా భూమి వివరాలు పాస్‌బుక్కులో ఎక్కిస్తలేరు

అన్నేపల్లి రాజు. కామారెడ్డి



మేము ముగ్గురం అన్నదమ్ములము మా ముగ్గురి పొత్తుల 25 గుంటల భూమి ఉండగా మా అన్నలకు 8 గుంటల పైన పాస్ బుక్ లో వచ్చింది. నాకు మాత్రం మూడు సంవత్సరాలుగా తిరుగుతున్నా నా పాస్ బుక్‌పై ఎక్కడం లేదు. తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్‌ను కలిసినా పాస్‌బుక్‌పై ఎక్కించడం లేదు. ఇప్పటికైనా అధికారుల స్పందించి తన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నా అన్నారు.

సాక్షర భారత్ ఉద్యోగులకు తిరిగి ఉద్యోగులుగా అవకాశం కల్పించాలి


ప్రజావాణికి వచ్చిన కోఆర్డినేటర్‌లు

వయోజన విద్యాశాఖలోని మాజీ సాక్షర భారత్ మండల గ్రామ కోఆర్డినేటర్లకు తిరిగి ఉద్యోగ అవకాసం కల్పించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న హయాంలో తమను గ్రామ మండల కోఆర్డినేటర్ గా ప్రభుత్వం జీవో నెంబర్ 2003/718 ప్రకారం పూర్తిస్థాయి కాంట్రాక్టు ఉద్యోగుల 2010 నుండి 2018 మార్చి 31 వరకు అనగా తొమ్మిది సంవత్సరాలపాటు అక్షరాస్యత కార్యక్రమాలతోపాటు అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంత చురుకుగా పాల్గొని ప్రభుత్వానికి సేవలు అందించమన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన అనేక పోరాటాల సైతం తాము పాల్గొన్నామని ముఖ్యంగా సకలజనుల సమ్మెలో పాల్గొన్నమన్నారు. తాము డిగ్రీ పీజీ తో పాటు బీఈడీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం సైతం కలిగి ఉన్నామని తాము తొమ్మిది సంవత్సరాల పాటు కేవలం అతి తక్కువ గౌరవేతనంత పనిచేశామని 31 మార్చి 2018 తో అక్షర సాక్షర భారత్ కార్యక్రమంతో కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 17 మంది మండల కోఆర్డినేటర్లు 646 మంది గ్రామ కోఆర్డినేటర్లకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయాన్ని 2019లో అప్పటి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లగా తమ గోడు విని తక్షణమే న్యాయం చేయాలని పక్కనే ఉన్న అధికారులకు సూచించినా ఇంతవరకు తమకు న్యాయం జరగలేదని తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

అయ్యప్ప స్వామికి స్వర్ణఖడ్గ బహుకరణ


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఇందూర్ పట్టణం అయ్యప్ప మందిరంలో శ్రీశ్రీ జగత్ గురు శంకరచర్య విద్యారణ్య భారతి హంపి పీఠాధిపతులచే నిర్వహించిన చండిహెూమంలో ముఖ్య అతిథిలుగా మేయర్ దండు నీతూ కిరణ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారికి స్వర్ణఖడ్గం బహుకరించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. స్వర్ణఖడ్గానికి ధన్‌పాల్ తనవంతుగా రూ.ఐదు లక్షలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ లింగం, భక్తవత్సలం, ఆలయ కమిటీ చైర్మన్ సురేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ


చెక్కులు అందజేత

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు తహసీల్దార్ మహమ్మద్ యూసుఫ్ చేతుల మీదుగా సోమవారం కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఏర్గట్లకు 5, బట్టాపూర్ గ్రామానికి 1, దోంచందకు 1, గుమ్మిర్యాల్ 6, తడపాకల్‌కు 1, తాళ్లరాంపూర్ 6 మొత్తం 20 చెక్కులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేంధర్‌రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ ఆడేం సవిత గంగాప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రవి పాల్గొన్నారు.

పీజీ, ఇంటిగ్రేటెడ్ మూడవ రోజు పరీక్షలు ప్రశాంతం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల పీ.జీ. మొదటి సెమిస్టర్ (ఎంఏ/.ఎం.కాం/ఎం.ఎస్.డబ్ల్యూ/ఎంఎస్సి/ఎంబీఏ/ఎంసీఏ), ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల (ఏ.పి.ఈ/ఐ.పి.సిహెచ్/ఐఎంబీఏ/)7వ, సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు మూడవ రోజు ప్రశాంతంగా ముగిసాయి. గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ పరీక్ష కేంద్రాన్ని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన పరీక్షకు ఉదయం 1911 మంది విద్యార్థులకు 1801 మంది విద్యార్థులు హాజరయ్యారు. 110 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పీజీ పరీక్షల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా తెలంగాణ వర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, తెలంగాణ వర్సిటీ భిక్కనూర్ సౌత్ క్యాంపస్, గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నిజామాబాద్, గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బాన్సువాడ, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ డిగ్రీ, ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ బోధన్ సెంటర్లలో జరుగుతున్నాయని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు. ఆయన వెంట అసిస్టెంట్ ప్రొఫెసర్ మోహమ్మద్ అబ్దుల్ ఖావి ఉన్నారు.

ఖాళీ అవుతున్న కారు

- కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు

నవతెలంగాణ-వర్ని

మండల ఎంపీపీ శ్రీలక్ష్మి వీర్రాజు, జలాల్‌పూర్, కూనీపూర్, వకీల ఫారం గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు, సొసైటీ డైరెక్టర్లు కన్నె శంకర్, విష్ణు గౌడ్, మాజీ ఎంపిటిసిలు నాగరాజు, బాల్‌సింగ్ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్‌రావ్, పిసిసి డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి, ప్రతాప్‌సింగ్, బజ్యా నాయక్, నేమాని వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఎస్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా సిసి రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేసినట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.ఆర్.భూపతిరెడ్డి సహకారంతో తొర్లికొండ గ్రామాభివృద్ధికి రూ.5లక్షలు మంజూరు చేయడం వలన తొర్లికొండ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఉత్కం శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కనక రవి, నల్ల గంగారెడ్డి, సాయిరెడ్డి, మునిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, నర్సారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తాజుద్దీన్, సెక్రటరీ వినోద్, ప్రధాన కార్యదర్శి కనక రాకేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డు బహూకరణ



నంది అవార్డును అందుకుంటున్న రంజిత్‌కుమార్

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పాలెం గ్రామానికి చెందిన జ్యోతిష శర్మ రంజిత్ కుమార్‌కు స్వర్ణ నంది అవార్డు పురస్కారం అందినట్లు తెలిపారు. డాక్టర్ కె.విశ్వనాథ్ 94వ జయంతి సందర్భంగా స్వప్న నంది పురస్కారంలో తన పేరును ఎంపిక చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ కళానిలయంలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు జడ్జి రాధారాణి, మినిస్టర్ ఆఫ్ కల్చర్ డాక్టర్ ఎస్పీ భారతి సినీ నిర్మాతల చేతుల మీదుగా అవార్డును అందించినట్లు తెలిపారు. స్వర్ణ నంది అవార్డుకు తన పేరును ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసినట్లు వేద జ్యోతిష్య శర్మ పండితులు సాహసం రంజిత్ కుమార్ తెలిపారు.

విద్యార్థులకు తక్షణమే డిగ్రీ మెమోలు ఇవ్వాలి

- ఎన్‌ఎస్‌యుఐ


వినతిపత్రాన్ని అందజేస్తున్న ఎన్‌ఎస్‌యుఐ నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఇంటిగ్రేటెడ్ చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీ అధికారులు వారి డిగ్రీ మెమోలు ఆపడం సమంజసం కాదని, వెంటనే మెమోలు ఇవ్వాలని ఎన్‌ఎస్‌యూఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ యూనివర్సిటీలోని పరిపాలన భవనంలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.యాదగిరికి మెమోలు, ఇతర సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ.. తెలంగాణ యూనివర్సిటీ ఇంటిగ్రేటెడ్ చదువుతున్న విద్యార్థులకు యూనివర్సిటీలో ఉన్న అధికారులు వారి డిగ్రీ మెమోలను ఆపడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు మహేష్, కార్యదర్శి బాణోత్ సాగర్ నాయక్, విద్యార్థులు నవీన్, లక్ష్మణ్, వినయ్, నితీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు
- ప్రజావాణికి 61 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 61 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు కలెక్టర్ (యూ.టీ) కిరణ్మయి, జెడ్పీ సీఈఓ ఉష, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజావెంకట్‌రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్..

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లో గల ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియను ఇటీవలే నిర్వహించిన విషయం విదితమే. తాజాగా నిజామాబాద్ జిల్లాకు అదనంగా 510 బ్యాలెట్ యూనిట్లను కేటాయించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో కొత్తగా కేటాయించబడిన బ్యాలెట్ యూనిట్లను తెరిచారు.

వాటి పనితీరు పరిశీలనకై ఎఫ్.ఎల్.సి. ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈ.సి.ఐ.ఎల్ నుండి వచ్చిన 13 మంది ఇంజినీర్లతో కూడిన బృందంతో కలెక్టర్ భేటీ అయ్యారు. బీ.యు.ల ప్రాథమిక పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, వాటి పనితీరును పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. ఎఫ్.ఎల్.సి. ప్రక్రియను కలెక్టర్ పర్యవేక్షించి, ఎన్నికల సంఘం నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలని, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉప ఎన్నికల అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. వారోత్సవాలను పురస్కరించుకుని లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులను సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ "మేక్ ఎ రైట్ స్టార్ట్: బికమ్ ఫైనాన్షియల్లీ స్మార్ట్" అనే థీమ్‌తో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. ప్రధానంగా 'పొదుపు, చక్రవడ్డీ శక్తి'పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలతో పాటు స్లోగన్లు, డిజిటల్, సైబర్ భద్రత, పోస్టర్ రూపకల్పన అనే అంశాలపై పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విజేతలను రాష్ట్రస్థాయికి పంపుతామన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 27న జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానం నుంచి ప్రగతి హాస్పిటల్ వరకు 2కె నడక, 28న ఆర్థిక అక్షరాస్యత శిబిరం, 29న అన్ని పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులతో సమావేశమై ఆర్థిక అక్షరాస్యత ప్రాముఖ్యతపై ప్రసంగాలు, కార్యక్రమాలు ఉంటాయని ఎల్.డీ.ఎం వివరించారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (యూ.టీ) కిరణ్మయి, జెడ్పీ సీ.ఈ.ఓ ఉషా తదితరులు పాల్గొన్నారు.


గోడప్రతులను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్, ఇతర అధికారులు

దేశం గర్వించదగిన వారిగా ఎదగాలి

- మాజీ విద్యా శాఖ మంత్రి మండవ వెంకటేశ్వరరావు


మాజీ మంత్రికి సన్మానం

నవతెలంగాణ-కోటగిరి

విద్యార్థులు వారి బావి భవిష్యత్తులో దేశం గర్వించదగిన వారిగా ఎదగాలని మాజీ విద్యా శాఖ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యా శాఖ మంత్రి మండల వెంకటేశ్వరరావు పాఠశాలల సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. 10వ తరగతి విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ప్రతి ఒక్కరూ స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని రామకృష్ణ అడుగుజాడలలో నడవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మండవ వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించింది.

నల్లవెల్లిలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ


సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామంలో రూ.5లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ భూసని అంజయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నోముల విజయ లక్ష్మారెడ్డి, డిసిసి డెలిగేట్ వెంకట్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మిద్దె నర్సయ్య, మాజీ వార్డ్ మెంబర్లు రవీందర్, కన్నె చిన్ని, దేవాయిగారి సురేందర్, నీరడి మనోహర్, కాంగ్రెస్ నేతలు రాజు, ఎంపీ గంగన్న, పుధరి రాజలింగు, పిన్నెమ్ రాజన్న, సభ్యులు ధర్మపురి, ఆగ్గు గంగారాం, బద్ధం రోహిత్, అమీర్, నీరడి నవీన్, మూల్లు శరత్, మన్నె లక్ష్మణ్, ఒడ్డె తిరుపతి, శ్రీకాంత్, కారోబార్ రాజన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ఎస్సి స్టడి సర్కిల్ నిజామాబాద్ (నాందేవ్‌వాడ)లో గ్రూపు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలోని అర్హత కలిగిన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో సహా అభ్యర్థులకు నాందేవ్‌వాడ ఎస్సీ బాలుర హాస్టల్, తెలంగాణా స్టేట్ ఎస్సీ స్టడీ సర్కిల్ (టీఎస్ఎస్సీఎస్సీ) నిజామాబాద్ నందు ఐదు (5) నెలల పాటు రాష్ట్ర ఉద్యోగ, ఆర్ఆర్‌బీ, బ్యాంకింగ్, యస్.యస్.సి అర్హత పోటీ పరీక్షల కొరకై ఉచిత శిక్షణ శిబిరంలో చేరడానికి ఈనెల 23 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను www.tsstudycircle.co.in వెబ్‌సైట్ ద్వారా మార్చి 6లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి శశికళ, తెలంగాణా స్టేట్ ఎస్సీ స్టడీ సర్కిల్ నిజామాబాద్ హానరరి డైరెక్టర్ రాజ్ గంగారాం కోరారు. మార్చి 10న జరిగే ప్రవేశ పరీక్షలో మార్కుల ఆధారంగా 100 అభ్యర్థులు ఎంపిక చేస్తారని, 11 జిల్లా బ్రాంచీలలో ఎక్కడైనా రెగ్యులర్‌గా 5నెలల ఫౌండేషన్ కోర్స్ తీసుకున్నవారు రాష్ట్ర స్టడీ సర్కిల్ హైదరాబాద్ వద్ద సివిల్ సర్వీస్ కోసం కోచింగ్ తీసుకున్నవారు అర్హులు కాదని తెలిపారు. మరింత సమాచారం కోసం 7702175493, 9951199460, 9490511593 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముట్టడి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఏఐటీయూసీ విమర్శించింది. నిజామాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీ ఆకస్మికంగా పనిచేస్తున్న సందర్భంలో చనిపోవడంతో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీ, చాట, దడువాయి, గుమస్తాల సంఘాల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ బంద్ నిర్వహించి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య మాట్లాడుతూ.. నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌కు దేశంలోనే ఉత్తమమైన మార్కెట్ యార్డ్‌గా అవార్డు రావడానికి కారణమైన మార్కెట్ యార్డు కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలను కల్పిస్తూ వారికి రక్షణ కల్పించాలని కార్మికుల శ్రమ ద్వారా వందల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న మార్కెట్ యార్డ్ కార్మికుల సంక్షేమం కోసం మాత్రం నయా పైసా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు. కార్మికులకు ఈ నెల 12 నుండి పెంచాల్సిన రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చనిపోయిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్యదర్శి చనిపోయిన కార్మికుని ఆదుకుంటామని ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి. నర్సింగరావు హమాలి యూనియన్ అధ్యక్షులు సాయిలు కోశాధికారి నరేష్ దడువై యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు అంబదాసు కిషన్ గౌడ్ రాజు వెయ్యి మంది కార్మికులు పాల్గొన్నారు.


ముట్టడిలో భాగంగా మాట్లాడుతున్న నాయకులు

జర్నలిస్టులను అవమానిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు

- జర్నలిస్టులు అంటే అంత చులకనా?
- ఎంపీ కార్యక్రమం బహిష్కరించి నిరసన

నవతెలంగాణ-బోధన్

జర్నలిస్టులకు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో కనీస సమాచారం ఇవ్వకుండా, వారిని పట్టించుకోకుండా చులకన చేయడం సమంజసం కాదని జర్నలిస్టులు అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. జర్నలిస్టులను అవమానపరిస్తే అధికారులయినా, ప్రజాప్రతినిధులైనా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని జర్నలిస్టులు హెచ్చరించారు. సోమవారం బోధన్ పట్టణంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ కార్యక్రమంలో జర్నలిస్టులను అవమాన పర్చడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీ కార్యక్రమాన్ని బహిష్కరించారు. రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమంలో జర్నలిస్టులకు తగిన గౌరవం దక్కలేదని జర్నలిస్టులు నిరసన చేపట్టారు. సోమవారం దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ పర్చువల్ విధానంలో ప్రారంభిస్తున్న రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి కార్యక్రమ శంకుస్థాపన సందర్భంగా బోధన్ పట్టణంలోని గాంధీపార్కు వద్ద జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లా ఎంపీ అరవింద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సంబంధించి జర్నలిస్టులకు సమాచారం ఇవ్వకపోయినా స్థానికంగా అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములవ్వాలన్న ఉద్దేశంతో జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ వారికి తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వకపోవడంతో ఎంపి కార్యక్రమాన్ని బహిష్కరించి జర్నలిస్టులు వెనుతిరిగారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పటికీ జర్నలిస్టులకు కనీస గౌరవం ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ వచ్చి పాల్గొన్నప్పటికీ జర్నలిస్టులకు కూర్చోవడానికి కుర్చీలు ఇవ్వకపోవడం, తగిన గౌరవం ఇవ్వకపోవడం, ఈ విషయమై ఎంపీ సైతం పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విధానం కొనసాగితే జర్నలిస్టుల ఉనికికి తీవ్ర ప్రమాదమని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో జర్నలిస్టుల పట్ల అధికార, అనధికార కార్యక్రమాలలో అవమానకరంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని అన్నారు. బాధ్యతాయుతంగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నామని గుర్తుచేశారు. జర్నలిస్టులకు గౌరవం, ఆదరణ ఉండాలో ఆ విధంగా లేకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు గడ్డం గంగులు, సాగిరాజు బలరామ రాజు, సూర్యప్రకాష్, మహమ్మద్ అహ్మద్, పావులూరి సాంబశివరావు, రాము, నల్వాల కృష్ణా, నల్వాల విజయ్,


మాట్లాడుతున్న జర్నలిస్టులు

తెల్లారినా.. ఆర్పని వీధిలైట్లు



నవతెలంగాణ-మోర్తాడ్

తెల్లవారుజామున ఆర్పాల్సిన వారు లైట్లను మండల కేంద్రంలోని డివైడర్ స్ట్రీట్ లైట్లను ఆర్పకపోవడంతో ఉదయం 9 గంటల వరకు అలాగే కొనసాగాయి. స్థానికులు వాట్సాప్ గ్రూప్‌లలో ఈ విషయాన్ని వైరల్ చేయడంతో అధికారులు వీధిదీపాలను ఆర్పివేశారు. గ్రామపంచాయతీపై భారం పడకుండా ఉండడానికి అధికారులు రాత్రి సమయంలో వెలిగిస్తూ ఉదయం తెల్లవారుజామునే వాటిని బంద్ చేయించాలని స్థానికులు కోరుతున్నారు. పంచాయతీపై కరెంట్ బిల్లు భారం పడకుండా సిబ్బందిని నియమించి వాటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంటర్ విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకులంలో గల ఇంటర్ విద్యార్థులకు పరీక్ష అట్టలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు పట్వారి గోపి కృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ కార్యవర్గానికి సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి పట్వారి తులసి, మాజీ అధ్యక్షులు ప్రవీణ్ పవార్, గోనె దామోదర్, స్పాన్సర్ రాస ఆనంద్, అధ్యాపకులు తేజు, సురేష్, సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-కోటగిరి

దేశం గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంపులో సోమవారం నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. నందమూరి తారక రామారావు భారతదేశంలో ఆదర్శమైన వ్యక్తి అని, ఆయన అడుగుజాడలలో పెరిగిన తాము ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ తున్నామన్నారు. అంతకుముందు రుద్రూర్ నుండి కోటగిరి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాజకీయాలకు అతీతంగా జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకురాలు అట్లూరి రమాదేవి, సునీత శ్రీనివాసరావు నందమూరి తారక రామారావు గురించి మాట్లాడారు.



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఎన్టీఆర్ పెట్టిన రాజకీయ భిక్ష నా జీవితం : ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

ఎన్టీఆర్ పెట్టిన రాజకీయ భిక్ష నా జీవితమని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మిర్జాపూర్ క్యాంపులో సోమవారం విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో పోచారం భాస్కర్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నలంద పాఠశాలలో ఇంగ్లీష్ ఫెస్ట్



ఇంగ్లీష్ ఫెస్ట్‌లో పాల్గొన విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలో మామిడిపల్లి నలంద హైస్కూల్‌లో సోమవారం ఇంగ్లీష్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఇంగ్లీష్ ప్రాధాన్యతను విద్యార్థులు డెబిట్, పార్ట్స్ ఆఫ్ స్పీచ్, ఆర్టికల్, ఆక్టివాయిస్, పాసివాయిస్, డైరెక్ట్ ఇన్డైరెక్ట్ స్పీచ్‌లను ఆకట్టుకునే విధంగా నృత్య, కథ రూపంలో విక్షకులకు వివరించారు. విద్యార్థులు ఇంగ్లీష్ ఫెస్ట్‌లో ఇంత చక్కటి ప్రదర్శనకు కారణమైన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సమీర్, భార్గవి, వాసవి, అలినా ఉపాధ్యాయులను, నలంద మేనేజ్మెంట్ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల విద్యార్థుల సమక్షంలో మెమొంటోతో సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలలో సైన్స్‌ఫెయిర్



విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కోటగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్‌ను అగస్త్య ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలో జీవశాస్త్ర, భౌతిక శాస్త్రం నుంచి మొత్తం 50 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సే రైటింగ్, ఎలక్యూషన్ సింగింగ్, రంగోలి, సైన్స్ మొదలగు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి రామారావు ప్రారంభించారు. జపాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి.సురేష్, జిల్లా సైన్స్ అధికారి గంగా కిషన్, అగస్త్య ఫౌండేషన్ ఏరియా మేనేజర్ శ్రీదేవి, మల్లేశం, ఉమా రాజయ్య, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

ఎమ్మెల్సీ బౌలింగ్‌కు ఎమ్మెల్యే వికెట్ ఔట్



క్రీడలు ఆడుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

నవతెలంగాణ-మాక్లూర్

ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ వేసిన బౌలింగ్‌కి అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త మొదటి బాల్‌కే ఔట్ అయ్యారు. మరో బాల్‌కు షాట్ కొట్టారు. అదే ఎమ్మెల్యే వేసిన బాల్‌కు ఎమ్మెల్సీ మొదటి బాల్‌కే షాట్ కొట్టడంతో తనకి ఆడిన అనుభవం ఉందని తెలిపారు. వీరు ఆడిన ఆటను స్థానికులు తిలకించారు. మండలంలోని బోర్గం (కే) గ్రామ శివారులోని 63వ జాతీయ రహదారి పక్కన గల హంగ్రిల్ల హెూటల్‌లో స్పోర్ట్స్‌క్లబ్‌ను ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సోమవారం ప్రారంభించారు. వారు హాకీ, క్రికెట్ ప్లే గ్రౌండ్‌లను ప్రారంభించి, కొద్దిసేపు ఆడి అలరించారు. స్పోర్ట్స్ క్లబ్ దిగ్విజయంగా కొనసాగించాలని కోరారు. ఇందులో బ్యాట్ మింటన్, క్రికెట్, హాకీ, స్నూకర్, టేబుల్ టెన్నిస్ లాంటి ఆటలకు అవకాశం ఉందని యాజమాన్యం తెలిపింది. ఆటలతో పాటు ఫుడ్ సెక్షన్ కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌గౌడ్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ కంటాజి రాజేశ్వర్, నాయకులు నరేందర్‌గౌడ్, హెూటల్ యజమాని అశోక్ గౌడ్, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే దుకాణాలు శాశ్వతంగా మూసివేస్తాం

- పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో అర్ధరాత్రి వరకు ఎలాంటి సమయపాలన నిర్వహించకుండా అనేక వ్యాపార సాముదాయాలు తెరిచి ఉంటున్నాయని, ఇలా వ్యాపార సాముదాయాలు తెరిచిఉండడం వలన నేరాలు చేసే వ్యక్తులకు అడ్డాలుగా మారుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాపార సాముదాయాలు నిలువరించడానికి సెక్షన్ 133 (1) (బి), (ఎఫ్) (ఐ) సి.ఆర్.పి.సి అమలులోకి తీసుకురానున్నట్టు తెలిపారు.

అధికారులు లేకపోవడంతో తహసీల్దార్ ఆఫీస్ వెలవెల

నవతెలంగాణ-మోపాల్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సోమవారం అధికారులు లేకపోవడంతో వెలవెలబోయింది. స్థానిక ఎమ్మార్వో మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ పరిధిలో ఆయన ఎమ్మెల్యే వెంట వెళ్లారు. దాంతో ఆర్ఐ రాజేశ్వర్ సైతం అదే కార్యక్రమానికి వెళ్లారు. జూనియర్ అసిస్టెంట్ కోర్టు పని మీద వెళ్లారు. డిప్యూటీ ఎమ్మార్వో జగదీశ్వరి, సర్వేయర్ స్వప్న, ఏఆర్ఐ రమ్య వ్యక్తిగత కారణాలతో సెలవులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. సోమవారం వివిధ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది.



ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీ

వెనుదిరిగిన పలువురు..

మండలంలోని కంజర గ్రామానికి చెందిన అజ్జ సర (50) వయసుగల మహిళ తన తండ్రి డెత్ సర్టిఫికెట్ కోసం సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చింది. అధికారులెవరూ లేకపోవడంతో వెనుదిరిగింది. రెండు నెలల నుంచి సర్టిఫికెట్ కోసం తిరుగుతున్నానని చెప్పుకొచ్చింది. ఈమె ఒక్కరే కాక వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారందరూ వెనుదిరగాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్యాలయంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోపాల్ మండల అభివృద్ధికి కృషిచేస్తా

- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి

నవతెలంగాణ-మోపాల్

మోపాల్ మండల అభివృద్ధికి కృషిచేస్తానని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు. మండలంలోని బాడ్సి, మంచిప్ప గ్రామాలలో కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పగంగా రెడ్డితో కలిసి వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. బాడ్సి సొసైటీ పరిధిలోగల మంచిప్ప, బాడ్సి గ్రామాలలో 250 మెట్రిక్ టన్నుల గోదాములకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మోపాల్ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి, వెల్మ భాస్కర్‌రెడ్డి, ప్రతాప్, ప్రవీణ్ రెడ్డి, సొసైటీ సీఈఓ నరసయ్య, శేఖర్‌గౌడ్, సాయికుమార్, అనిల్‌రెడ్డి, పృథ్వీ, రఘు పటేల్, తహసీల్దార్ సోమేశ్వర్, ఎలక్ట్రిసిటీ ఏఈ బాబా శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ..

మంచిప్ప గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. రజక ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుపన్‌పల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర కుస్తీ వీరుడు మహాదేవ్

- వెండి కడియం, నగదు అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈనెల 17న ప్రారంభమైన జాతర ఉత్సవాలు 25రాత్రి వరకు కొనసాగాయి. చక్రతీర్థం కుస్తీ పోటీలతో ఉత్సవాలు ముగిశాయి. కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా అధికంగా మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్లయోధులు పాల్గొన్నారు. మహారాష్ట్రకు చెందిన మహాదేవ్ కుస్తీపోటీల్లో గెలుపొంది మూడు తులాల వెండి కడియంతో పాటు నగదు సాధించాడు. కార్యక్రమంలో ఆలయ ఈవో వేణు, జానకంపేట తాజా మాజీ సర్పంచ్ విజయకుమార్, ఎంపీటీసీ సభ్యులు మంద సంజీవ్ కుమార్, రాధా కిషన్‌గౌడ్, రాజాగౌడ్, విజయ్ కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మిద్దె నరేందర్, మిద్దె చిన్నయ్య ఎడపల్లి ఎస్సై విక్రమ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



మహాదేవ్‌కు వెండి కడియం, నగదు అందజేత

స్వామివారిని దర్శించుకున్న బోధన్ ఏసీపీ..

జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు భాగంగా చివరి రోజున బోధన్ ఏసిపి శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎడపల్లి ఎస్సై భూపల్లి విక్రమ్, వేణు, జానకంపేట్ గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు ఉన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి హుండీ లెక్కింపు

శ్రీలక్ష్మీనరసింహ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి కానుకలను, నగదును భారీగా వేయడంతో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారం రోజులపాటు జరిగిన జాతర బ్రహ్మోత్సవాలలో రూ.74,439 ఆదాయం వచ్చినట్టు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు వేణు, వేద పండితులు శ్రీరంగం కొండమ్మ చార్యులు, జూనియర్ అసిస్టెంట్ రఘునాథ్, సంపత్, ఆంజనేయులు, నిఖిల్ కృష్ణ భగవత్, తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ అభివృద్ధి కోసం విద్యార్థి సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలి

- అ పి.డి.ఎస్.యూ రౌండ్ టేబుల్ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పున్నయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి కోసం విద్యార్థి సంఘాలు కలిసికట్టుగా పనిచేయాలని, విద్యార్థి నాయకులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పున్నయ్య అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ సెమినార్ హాల్‌లో పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న సుమారు 7000ల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌ఛార్జీలు పెంచాలని, యూనివర్సిటీలకు అత్యధిక నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల పోస్టులను భర్తీ చేయాలని, తెలంగాణ యూనివర్సిటీలో గర్ల్స్ హాస్టల్ నిర్మించాలని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమంలో మృతిచెందిన శుభసింగ్‌కు రౌండ్ టేబుల్ సమావేశంలో ఘనంగా నివాళులర్పించారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ (సి) డాక్టర్ దత్తహరి, ఎస్‌ఎఫ్ఐ తెలంగాణ యూనివర్సిటీ నాయకుడు ప్రసాద్, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ కన్వీనర్ దినేష్, బివిఎం యూనివర్సిటీ ఇన్చార్జి సూరజ్, పిడిఎస్యూ నాయకులు ప్రిన్స్, దేవిక, రవీందర్, అక్షయ్, బిందు, అనూష, ప్రవీణ, నవ్య, రాజేష్, నితీన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీ పరీక్షలకు శ్రీ భాషిత విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాల విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పరీక్షలో విద్యార్థులు బి.మనస్వి 5వ తరగతి, ఎస్.అక్షిత 5వ తరగతి, డి.రిషిక 4వ తరగతి, బి.భూమేష్‌చంద్ర 3వ తరగతి విద్యార్థులు పాల్గొన్నట్టు పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ సోమవారం తెలిపారు. ఈ విద్యార్థులలో మూడవ తరగతికి చెందిన బి.భూమేష్‌చంద్ర స్టేట్ జూనియర్ లెవెల్-2లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి, వచ్చే మార్చి నెలలో హైదరాబాద్‌లో జరిగే జాతీయస్థాయి పోటీ పరీక్షకు ఎంపికైనట్టు తెలిపారు. ఇందులో భాగంగా శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, ఇంఛార్జీలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, భూమేష్ చంద్రను అభినందించారు.

పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత



నవతెలంగాణ-జుక్కల్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను జుక్కల్ ఎస్సై సత్యనారాయణ వెతికి బాధితునికి సోమవారం అందజేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జుక్కల్ మండలానికి చెందిన లాలావార్ గంగాధర్ పెద్దఎడ్గి గ్రామంలోని తన వ్యవసాయ క్షేత్రంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నట్టు ఫిబ్రవరి 14న ఫిర్యాదు చేశారు. పోలీసులు సీఈఐఆర్ అనే యాప్ ద్వారా పోయిన ఫోన్‌ను ట్రాక్ చేసి వెతికి పట్టుకొని బాధితునికి అందించారు. ఈ సందర్భంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రస్థాయి సెపక్ తక్రాలో మూడవ స్థానం



విజేతలుగా నిలిచిన జట్టు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నల్గొండ జిల్లాలో జరిగిన 9వ రాష్ట్రస్థాయి సెపక్ తక్రా జూనియర్, సబ్ జూనియర్ బాలబాలికల టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లా జట్టు బాలికల సబ్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్, జూనియర్ బాలికల విభాగంలో సిల్వర్, జూనియర్ బాలుర విభాగంలో మూడవ స్థానంలో నిలిచారు. నిజామాబాద్ జిల్లా జట్టుకు గోల్డ్, సిల్వర్ మెడల్స్ రావటం పట్ల సెపక్ తక్రా రాష్ట్ర అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు, జట్టు మేనేజర్, జిల్లా సెక్రెటరీ గాధరి సంజీవరెడ్డికి వారు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ ఎస్ఆర్ ప్రేమ్‌రాజ్, హైదరాబాద్ అధ్యక్షులు పెరిక సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జగనాథ్‌స్వామి, గాధరి సంజీవ్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు జితేందర్, శ్రీనివాస్‌రెడ్డి, జరిఫోద్దీన్, వెంకట్, రామకృష్ణరెడ్డి, హైదరాబాద్ కార్యదర్శి విక్రేష్‌కుమార్, ఆఫీసియల్ శ్రీకాంత్, కపిల్, శశిధర్‌రెడ్డి, నాగార్జున, దినేష్, అనిత తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ అరవింద్ అహంకారపు మాటలు పనికిరావు



ఎంపీతో మాట్లాడుతున్న నాయకుడు

నవతెలంగాణ-బోధన్

రైల్వే సమస్యలపై ఎంపీ అర్వింద్‌ను వినతిపత్రం ఇచ్చి ప్రశ్నిస్తే అహంకారపూరితంగా మాట్లాడడం సరికాదని విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ రైల్వే సమస్యలపై ప్రశ్నిస్తే ఇంటికి రా అంటూ ఎంపీ అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. అలాగే రైల్వే కార్యక్రమానికి వచ్చిన జర్నలిస్టుకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంపై విద్యార్థి జేఏసీగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైల్వే సమస్యల పరిష్కారం కోసం వీధిలో ప్రశ్నించడానికి ప్రజలకు హక్కు ఉందని, అవసరమైతే బోధన్ రైల్వే సమస్యలు పరిష్కరించకపోతే 'మీ ఇంటిని' సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు.

యాచకుడి మృతి ఘటనపై ట్విట్టర్లో సీఎంకు ఫిర్యాదు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో మామిడిపల్లి చౌరస్తా వద్ద డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ యాచకుడిని తన్ని చంపిన ఘటనలో రిమాండ్‌లో జాప్యం జరుగుతుందని నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఆవేజ్ సీ.ఎం రేవంత్‌రెడ్డికి, తెలంగాణ డి.జి.పి రవిగుప్తా, సి.పి కల్మేశ్వర్‌లకు ట్విట్టర్‌లో ఫిర్యాదు చేశాడు. గత మూడు రోజులుగా నిందితుడైన డిప్యూటీ తహసీల్దార్ తప్పించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్టు విశ్వసనీయత సమాచారం. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సరైన చర్యలు తీసుకోవాలని ట్విట్టర్లో పేర్కొన్నారు. అదేవిధంగా తన ఉద్యోగానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా హైకోర్టులో ఆంటీ స్పేటరీ బెయిల్ కొరకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

ఫిబ్రవరిలో హిందీ పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

హైదరాబాద్ హిందీ ప్రచార సభ పరీక్షలు ఫిబ్రవరి 9,10,11 తేదీలలో నిర్వహిస్తున్నట్టు పట్టణ హిందీ ప్రచారకర్త డీ.జే శాంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూషణ్, సంపూర్ణ, విశారద, విద్వాన్ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ పరీక్షలు పట్టణంలో నిర్వహించబడునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 29న పూర్తి వివరాలకు 9398479751 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

3న పల్స్ పోలియో

- ఐదేండ్లలోపు పిల్లందరికీ చుక్కల మందు వేయించాలి
- జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి

చిన్న పిల్లలు పోలియో వ్యాధిబారిన పడకుండా మార్చి 3న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ జితిష్ వి పాటిల్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ట్రాస్క్ ఫోర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3 న ప్రత్యేకంగా ఏర్పాటు చేసే పోలియో కేంద్రాలలో 5 సంవత్సరాలలో పిల్లలందరికీ ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయనున్నామని, ఏదైనా కారణం చేత 3 వ తేదీన చుక్కలు వేయించుకోలేని వారికి పోలియో బృందాలు 4,5 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలువేస్తారని అన్నారు. జిల్లాలో సుమారు 1,02,555 మంది 5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని అంచనా అని, వారందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు సైతం పిల్లలు పోలియో బారిన పడి వికలాంగులు కాకుండా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో 733 పోలియో బృందాలతో పాటు మరో 48 సంచార బృందాలను ఏర్పాటు చేసి 2,932 ఏ.యెన్.ఎం. ఆశా కార్యకర్తలు, 69 మంది సూపర్‌వైజర్‌ల సేవలను ఉపయోగించనున్నామన్నారు. అదేవిధంగా మరో 24 ఆరోగ్య కేంద్రాలలో పోలియో చుక్కలు వేయనున్నామన్నారు. 37 రూట్ల ద్వారా పోలియో చుక్కలు వేయుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో ప్రధాన భూమిక మహిళా శిశు సంక్షేమాధికారులదేనని, స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామాలు విస్తృత అవగాహన కలిగించి పల్స్ పోలియో చుక్కలు వేయించేలా తల్లిదండ్రులలో అవగాహన కలిగించా లన్నారు. పంచాయత్ కార్యదర్శులు గ్రామాలలో చాటింపు వేయించాలన్నారు. చెత్త సేకరణ ట్రాక్టర్ల ద్వారా ఆడియో ప్రదర్శించాలన్నారు. శత శాతం చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడంలో ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యెన్.సి.సి. క్యాడెట్లు అందరూ సమిష్టిగా సహకరించాలని కోరారు. పట్టణ ప్రాంతంలోని పల్స్ పోలియో బృందాలు ప్రత్యేకించి బస్టాండు, రైల్వే స్టేషన్లు, మురికివాడలు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన, ఇతర చోట్ల పనిచేసే వారి పిల్లలు, ఫ్యాక్టరీల లో పని చేసే వారి 5 సంవత్సరాలలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్ సింగ్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి అనిల్, జిల్లా సంక్షేమాధికారి బావయ్య, ఏసీ ఎస్సి కార్పొరేషన్ దయానంద్, బిసి అభివృద్ధి అధికారి శ్రీనివాస్, జిల్లా పరిశ్రమల అధికారి లాలూ నాయక్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిర, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజలు, ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దన ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కోరారు. సంస్థ ఆధ్వర్యంలో కామారెడ్డి మండల సమాఖ్య సమావేశంలో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం యువత ప్రజలు, సైబర్ నేరాలు అంశాల పై ఐకెపి ఉద్యోగులకు, సిబ్బందికి, మహిళా సంఘాల అధ్యక్షులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కే.రాధ, ఎపీఎం మోయిజ్, సంస్థ ప్రతినిదులు సంతోష్ వివిధ గ్రామాల అధ్యక్షులు, సీసీ లు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని మాల్తుమ్మెద గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చినట్టు మెడికల్ ఆఫీసర్ సుజన్ కుమార్ తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 17 మందికి మోతి బిందు ఉన్నట్లు నిర్ధారించారు. వారికి లయన్స్ కంటి ఆసుపత్రి బాన్సువాడకు ఆపరేషన్ చేయడానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. 19 మందికి దృష్టిలోపం ఉన్నందున కంటి అద్దాలను సిఫార్సు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు హరి కిషన్. మురళి. ఆశ్వాక్. తదితరులు ఉన్నారు

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

నవతెలంగాణ-బోధన్

మండలంలోని ఎరాజ్‌పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపిటిసి వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్ పౌల్ సోమవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్మన్ పద్మావతి, కౌన్సిలర్ శరత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు

పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా ముందుండాలి

- జిల్లా అధ్యక్షుడు దత్తాద్రి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు దత్తాద్రి అన్నారు. మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం జక్రాన్‌పల్లి ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బిజ్జు దత్తాద్రి, జిల్లా ఉపాధ్యక్షులు లోలం జగదీష్, ఆర్మూర్ నియోజకవర్గం అధ్యక్షులు దాసరి సునీల్ ఘనంగా పూలదండ శాలువాతో సన్మానించినట్లు పద్మశాలి సంఘం మండలాధ్యక్షులు శ్రీపతి శేఖర్ తెలిపారు. అనంతరం సంఘాన్ని ఉద్దేశించి దత్తాద్రి మాట్లాడుతూ.. పద్మశాలీలు అన్ని రంగాలలో ముందుండాలని అలాగే నాలుగు ఎంపీ సీట్లను పద్మశాలీలకు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సంఘం పెద్దలు కన్నెపల్లి ప్రసాద్, వేముల సతీష్, పంచాక్షరి, సాయిలు, రాజేందర్, గంగాధర్, శ్రీకాంత్, జనార్ధన్, ముకుంద రావు, రామేశ్వర్, కిషన్, రాజేశ్వర్, కపిల్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎల్‌వోసి అందజేత

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని సుంకెట్ గ్రామానికి చెందిన నరసయ్యకు గుండె ఆపరేషన్ నిమిత్తం ఎల్‌ఓసి అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు.

వీరసావర్కర్ స్మృతి దివస్

నవతెలంగాణ-కంఠేశ్వర్

స్వాతంత్ర్య సమరయోధుడు వీరసవర్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ నిజామాబాద్ న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో స్మృతి దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవిదాస్ చందక్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్, న్యాయవాద పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్‌గౌడ్, న్యాయవాదులు బిట్ల రవి, ఉదయ్ కృష్ణ, వసంతరావు, శరత్ చంద్ర, పిల్లి శ్రీకాంత్, కేశవరావు, నారాయణ, గోవర్ధన్, రాజు వెంకటేష్, నారాయణదాసు పాల్గొన్నారు.

అపురూపలో పంచ సూక్త హెూమం

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల అపురూప వెంకటేశ్వర ఆలయంలో సప్తాహ్నిక పుష్కర బ్రహ్మోత్సవాలు భాగంగా ఐదవ రోజు పంచ సూక్త హెూమం సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్‌పర్సన్ అమృత లత, కమిటీ సభ్యులు, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, రమణరెడ్డి, అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మార్వో, ఎంపీడీవోకు సన్మానం



నవతెలంగాణ-నవీపేట్

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో నారాయణ, ఎంపీడీవో నాగనాథ్ సోమవారం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న కుమార్, సుద్దాల నరేష్, మహిపాల్, పోశెట్టి, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అమ్మకం సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం బియ్యం అమ్మకం సెంటర్‌ను సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ వెల్మల విజయకుమార్, ఎంపీటీసీ సభ్యులు మంద సంజీవ్‌కుమార్, సొసైటీ ఉపాధ్యక్షులు దాసరి ఒడ్డెన్న, డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, గ్రామ పెద్దలు, సొసైటీ కార్యదర్శి గంగారెడ్డి, సిబ్బంది, నర్సయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో ఎమ్మెల్యే నిధులు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు వితరణ

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని బోయేగల్లీలోని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహమాన్, భీమ్‌గల్ మండల ప్రెసిడెంట్ పవన్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ మొండి దినేష్, అజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు సోమవారం అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ ఆర్గుల అక్షయ్, నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ వైస్ ప్రెసిడెంట్ పృథ్వీరాజ్, వినయ్, శ్రీకాంత్, సంజయ్, సాయిచరణ్, నితిన్, లోకేష్, మహేష్ పాల్గొన్నారు.

చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంధ్రయ్య మాట్లాడుతూ పదవ తరగతికి చెందిన 13 మంది బాలికలు 15 మంది బాలురు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తమ తోటి విద్యార్థులకు చక్కగా తరగతులు బోధించారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని కరక్‌వాడి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తొర్తిలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తొర్తి గ్రామంలో మంగళవారం నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభించనున్నట్టు ఆలయ అర్చకులు తిరునగరి వేణుగోపాల్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 27 మంగళవారం స్వామి వారికి అభిషేకం, అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, శనివారం 2న స్వామివారి కల్యాణం, రాత్రి 9 గంటలకు రథోత్సవం, 3వ తేదీ ఆదివారం జాతర, అన్నదానం ఉంటుందని ఆయన తెలిపారు.

కవాతు పరికరాలు అందజేత

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రానికి చెందిన న్యూఫ్రెండ్స్ యూత్ సభ్యులు కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులకు కవాతు పరికరాలను (డ్రమ్స్ స్టిక్స్) ఎస్సై హరిబాబు చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువులోనైనా, క్రీడలలోనైన ముందుకు వెళ్లాలని ఎస్సై హరిబాబు తెలిపారు. కార్యక్రమంలో సర్వ సమాజ్ అధ్యక్షుడు అశోక్, పిఈటి సువర్ణ, యూత్ సభ్యులు నాగేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాలేశ్వర్ రాజరాజేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఆకుల లలిత

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని నాలేశ్వర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయాన్ని మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత సోమవారం సందర్శించారు. నాలేశ్వర్ గ్రామంలో అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మాన్లు, మాజీ సర్పంచ్ ద్యాగ సరీన్, చిన్నదొడ్డి ప్రవీణ్, కాశీ, సంపత్ పోతన్న, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.